


21న పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని జగన్నాథపురం సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు గోపాలపురం విద్యుత్ శాఖ ఎఇ డి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిడదవోలు ఎస్.నారాయణ అప్పారావు ఆదేశాల మేరకు మండలంలోని జగన్నాథపురం సబ్ స్టేషన్‌కు వచ్చే 33కెవి ఫీడర్ ట్రీ కటింగ్ కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు. ఈ సబ్ స్టేషను పరిదిలో ఉన్న అన్ని 11 కెవి ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామన్నారు. దీని వల్ల జగన్నాథపురం, కోమటికుంట, కరిచర్లగూడెం, నందిగూడెం, రేగులగుంట, సంజీవపురం, బుచ్చంపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు అందరు సహకరించాలని కోరారు.

కాసుల కోసం కక్కుర్తి

- వ్యాపార కేంద్రాలుగా ప్రయివేటు ల్యాబ్‌లు
- నిపుణులు లేకుండానే పరీక్షలు
- ప్రజల భయాన్ని సొమ్ము చేసుకుంటున్న నిర్వాహకులు



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒకప్పుడు పల్లెల్లో రోగి నాడి పట్టి కారణమేంటో తెలుసుకునేవారు. రోగి చెప్పిన లక్షణాలను బట్టి మందులిచ్చేవారు. అవి వాడినా ఫలితం కనిపించకపోతే పరీక్షలకు పంపేవారు. కానీ నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆర్‌ఎంపి వైద్యులు సైతం ముందుగా వైద్య పరీక్షలనే ప్రిఫర్ చేస్తున్నారు. ఫలితాలు వెలువడిన అనంతరమే మందులు రాస్తున్నారు. దీన్నే అవకాశంగా మార్చుకుని కొన్ని ల్యాబ్‌ల నిర్వాహకులు అర్హతలేని టెక్నీషియన్లతో వైద్య పరీక్షలు చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వైద్యులతో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 20 నుంచి 30 శాతం కమీషన్లు ఇస్తూ అడ్డగోలుగా ఫీజులు గుంజుతున్నారు. మరి కొంతమంది పరీక్షల అనంతరం రిపోర్టులు ఇవ్వకుండానే సెల్‌ఫోన్‌లకు టెక్స్ట్ మెసేజ్ ని పంపింపి అవే రిపోర్టులు అంటూ బిల్లులు వసూలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల హెచ్చరికలను సైతం పట్టించు కోవడం లేదు.

జలుబు, జ్వరం దగ్గర నుంచి ప్రాణాంతక వ్యాధుల వరకూ అన్నింటికీ పరీక్షలే. రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌లు ఇచ్చే రిపోర్టు ఆధారంగానే వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని ల్యాబ్ సెంటర్ల నిర్వహకులు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. అనుమతులు లేకుండా సెంటర్లు నడపడంతో పాటు అవగాహన లేకుండా రిపోర్టులు ఇస్తున్నారు. దీంతో ఇటు వైద్యులకు, అటు రోగులకు తలపోటులా మారింది. కొందరు నమూనాలు పరీక్షించకుండానే రిపోర్టులు జారీ చేస్తుండగా మరి కొందరు జబ్బు తీవ్రతను మించి జారీ చేస్తుండటం గమనార్హం. ఫలితంగా ఆయా రిపోర్టులను చూసి రోగులకు మందులు రాసిస్తున్న వైద్యులు కూడా నివ్వెరపోతున్నారు. డయాగ్నస్టిక్స్ కేంద్రాలలో తనిఖీలునిర్వహించి , టెక్నీషియన్ల అర్హతలు, రోగుల నుంచి నమూనాలు సేకరిస్తున్న తీరు వ్యాధి నిర్ధారణ పరీక్షలు , రిపోర్టుల జారీ వంటి అంశాలను పర్యవేక్షించాల్సిన వైద్య ఆరోగ్య శాఖ మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జిల్లా వ్యాప్తంగా అనుమతి పొందిన ప్రయివేట్ ఆస్పత్రులు 350కి పైగా ఉన్నాయి. డయాగ్నస్టిక్ సెంటర్లు 266 ఉన్నాయి. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోనే సుమారు 150కి పైగా డయాగ్నస్టిక్స్ సెంటర్లు ఉన్నాయి. ఇతర మండలాల్లోనూ సంఖ్యను పరిశీలిస్తేపై సంఖ్యకు పొంతనే లేదనేది సుస్పష్టం. వ్యాధి నిర్ధారణ చేసే డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలంటే తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి అనుమతి తీసుకోవాలి. నిర్ణీత గడువులో వీటిని రెన్యువల్ చేయించుకోవాలి. జిల్లాలో ఏర్పాటు చేసిన ల్యాబ్‌లు గతంలో తీసుకున్న అనుమతులతోనే ఇప్పటికీ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రుల్లో పనిచేసే టెక్నీషియన్లు, ల్యాబ్‌ల నిర్వహకులు చాలా మంది అర్హత లేని వారికి తక్కువ వేతనం ఇస్తూ నెట్టుకొస్తున్నారు. అలాంటి సిబ్బంది చేసే నిర్వాకంతో ఇబ్బందులు తప్పటంలేదు. అవగాహన రిపోర్టులపై ఆధార పడి వైద్యులు మందులు రాసివ్వడంతో రోగులకు కొత్త ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మరోవైపు ఇవే డయాగ్నస్టిక్ సెంటర్లు గుట్టుగా స్కానింగ్‌లు సైతం చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. కడుపులో బిడ్డ ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు డాక్టర్లు స్కానింగ్ చేయించుకోవాలని సూచించడం పరిపాటి. అయితే దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు గుట్టుచప్పుడు కాకుండా లింగనిర్ధారణ చేస్తున్నారు. ఇందుకోసం జిల్లాలోని కొన్ని డయాగ్నస్టిక్ సెంటర్‌ల సిబ్బంది ప్రత్యేకంగా కోడ్ బాషను వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా డాక్టర్ల ప్రిస్కిప్షన్ లేకుండానే కొందరు స్కానింగ్ చేస్తున్నారు. దళారుల ద్వారా కొన్ని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు ఇటువంటి దందాను నడుపుతున్నాయి.

రూ.వేలల్లో వసూలు...

ప్రస్తుతం వైరల్ జ్వరాలు జిల్లాలో ఎక్కువగా ఉన్నాయి. దీనికి తోడు బర్డ్‌ఫ్లూ, జెబిఎస్ కేసులు ప్రబలుతున్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చిన్నపాటి జ్వరం వచ్చినా ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రయివేటు ఆసుపత్రులకు పరుగెడుతున్నారు. దీంతో నానా రకాల పరీక్షలు రాస్తున్నారు. వీటిని ఆసుపత్రికి అనుసంధానంగా ఉన్న మెడికల్ ల్యాబ్‌లో చేయించుకోవాలని రిఫర్ చేస్తున్నారు. ఒక్కో చీటీపై కనీసంగా రూ.1000 నుంచి గరిష్టంగా రూ.6,500 వరకూ వసూలు చేస్తున్నారు. మామూలు జ్వరం కోసం వెళ్లినా కార్డు రూ.400, ల్యాబ్ ఖర్చులు సుమారు రూ.1,200, మందులు మరో రూ.700 వరకూ మొత్తంగా రూ.2వేల వరకూ ఖర్చుపెట్టాల్సి పరిస్థితి.

నగరాన్ని శుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మహాశివరాత్రి సందర్భంగా రేవులు, నగరాన్ని శుభ్రంగా ఉంచాలని అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నగరంలో ఈట్ స్ట్రీట్, జిఎన్‌టి రోడ్, కోటిలింగాలరేవు, చింతాలమ్మ రేవు, కృష్ణ చైతన్య రేవులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటిలింగాల రేవు నుంచి చింతాలమ్మ రేవు వరకు నదిలో చెత్తను గుర్తించారు. 24 గంటల్లో మొత్తం చెత్తను తీసివేసి రేవులను శుభ్రం చేయాలని ఆదేశించారు. అలాగే రేవుల్లో మెట్లను కూడా శుభ్రంగా ఉంచాలని ఎక్కడికక్కడ డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. చెత్తను వాటిలో వేసేలా రేవులకు కేటాయించిన సిబ్బంది భక్తులకు తెలియజేయాలన్నారు. అనంతరం నల్లా ఛానల్ పంపింగ్ స్టేషన్ సందర్శించారు. పంపింగ్ స్టేషన్ సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శివరాత్రి రోజు, ఆ ముందు రోజు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రేవులతో పాటు నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు, రేవులు కలిగి ఉన్న వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో పాటు శానిటేషన్ పర్య వేక్షించు నిమిత్తము ఇతర శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు, మేస్త్రీలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని శానిటరీ సూపర్‌వైజర్ ఇంద్రగంటి శ్రీనివాస్‌ను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వమును వహించరాదన్నారు.



రేవును పరిశీలిస్తున్న అదనపు కమిషనర్ రామలింగేశ్వర్



పెన్షన్ మంజూరు పత్రాలను అందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

మొదటి నెలలోనే పెన్షన్ అందేలా చర్యలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగి మొదటి నెలలోనే పింఛను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బుధవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో తూర్పు గోదావరి జిల్లా పెన్షన్ అదాలత్, జిపిఎఫ్ అదాలత్, ఇతర అనుబంధ సమస్య పరిష్కారం కోసం ఒకరోజు అవగాహన పరిష్కార కార్యక్రమం రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ నేతృత్వంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సర్వీస్ సమయంలో తన సర్వీస్‌కు సంబంధించిన అన్ని అంశాలు తన సర్వీస్ రిజిస్టర్‌లో నమోదయ్యేలా చూడాలన్నారు. అకౌంటెంట్ జనరల్ కార్యాలయం వారు జిల్లాలో నిర్వహిస్తున్న పెన్షన్స్, జిపిఎఫ్ అదాలత్ కార్యక్రమాన్ని పెన్షనర్లు, డిడిఓ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతిప్రియ మాట్లాడుతూ వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించిన పత్రాలు ఉద్యోగ విరమణ తేదీకి ముందే సంబంధిత జిల్లా డ్రాయింగ్ అండ్ పంపిణీ అధికారులు సమర్పించాలాన్నారు. అలా చేయడం వల్ల ఉద్యోగి ఉద్యోగ విరమణ చేసిన మొదటి నెలలోనే పెన్షన్ పొందుతారన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విశాఖపట్నం, చిత్తూరు, కర్నూలు, కడప, పాడేరు, తిరుపతి, ఎపి సెక్రటేరియట్ వెలగపూడి, ఎపి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మంగళగిరిలోను ఈ అదాలత్‌లను నిర్వహించామన్నారు. ఉద్యోగ విరమణకు ఆరు నెలలు ముందు పెన్షన్ పేపర్లు అకౌంటెంట్ జనరల్‌కి పంపాలని, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ పోలు కిషోర్ రెడ్డి తెలిపారు. 40 శాతం మంది పెన్షన్ పేపర్లు ఉద్యోగ విరమణ చేసిన నాలుగు నెలల తర్వాత పెన్షన్ పేపర్లు సమర్పించడం వల్ల లేటుగా బెనిఫిట్స్ వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణకు సంబంధించి ప్రతిపాదనలు ముందస్తుగా సిద్ధం చేసుకొని అకౌంటెంట్ జనరల్‌కి సిఫార్సు చేయాలని కోరారు. డిడిఓ సక్రమంగా ప్రతిపాదనలు పంపితే ఎటువంటి జాప్యం లేకుండా అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నుంచి సకాలంలో పెన్షన్, ఇతర బెనిఫిట్స్ విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది పాత పెన్షన్ పొందుతున్నారని తెలిపారు, వాటికి సంబంధించి ఆయా డ్రాయింగ్ అధికారులు ప్రతిపాదనలు సిఫార్సు చేస్తే ప్రస్తుత పిఆర్‌సికి అనుగుణంగా పెన్షన్ పొందే అవకాశం ఉంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు, అధికారులు, ఉద్యోగులు వివిధ అంశాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. పెన్షన్ మంజూరులో అకౌంటెంట్ జనరల్ సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో అదాలత్ నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురికి పెన్షన్ మంజూరు పత్రాలను కలెక్టర్ పి.ప్రశాంతి, రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతిప్రియ అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ ఎన్.మోహన్ రావు, అకౌంటెంట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్) పి.కిషోర్‌రెడ్డి, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అర్హతలు) వి.లలిత్‌కుమార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ జి.సునీత, టి.విజయ్‌కుమార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ డి.చంద్రశేఖర్, హాజరయ్యారు.

భవిత సెంటర్లో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం భవిత సెంటర్లో దివ్యంగుల పిల్లలకు బుధవారం శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భవిత సెంటర్ పిల్లలు అందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కళ్లజోళ్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమం కాకినాడ బాల నేత్ర బంధు ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జివిసి ఇన్‌ఛార్జి వి.రామా సత్యనారాయణ, డాక్టర్ బి.స్వరూపరాణి, పి.మోనిషా, ఉపాధ్యాయులు ఎం.ఎస్తేర్‌రాణి, మణికంఠ, జ్యోతి పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న ఎంఎల్‌ఎ గోరంట్ల

ప్రజాశక్తి - కడియం

మండలంలోని కడియపులంక గ్రామ దేవత శ్రీముసలమ్మకు తెల్ల బంగారం తులాభారం సమర్పించి రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, రాజమహేంద్రవరం మాజీ డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, మార్గాని సత్యనారాయణ, గట్టి సుబ్బారావు, పల్ల సుబ్రహ్మణ్యం, బొర్సు సుబ్రహ్మణ్యం, బోడపాటి గోపి, ఈలి బేబి, ఈలి గంగారావు, వెలుగుబంటి నాని ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పర్యాటక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఇన్‌ఛార్జి జిల్లా ఫారెస్ట్ అధికారి రవీంద్ర దామా, జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల అభివద్ధికి వివిధ ఏజెన్సీలను గుర్తించి ప్రత్యేక ప్రతిపాదనలతో చర్యలను చేపట్టాల్సి ఉందన్నారు. జాతీయ రహదారి 216-ఎ పర్యటక ప్రాంతంగా నర్సరీల స్టాల్స్‌ను అభివృద్ధి చేయడానికి ఆసక్తి చూపుతున్న వారిని గుర్తించాలన్నారు. కడియం నర్సరీలు, ఫ్లవర్ మార్కెట్ వర్గాలు, స్వయం సహక సంఘాలు, చేనేత కుటుంబాలను గుర్తించి లీజ్ పద్ధతిలో షాపులను ఏర్పాటు చేయాలని సూచించారు. పొట్టిలంక నుంచి కడియపు లంక వరకు కేటాయించన స్టాల్స్ నిర్దిష్టమైన పరిణామంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే సమయంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నీరు, విద్యుత్, సిసి కెమెరా సౌకర్యం కల్పించాలని సూచించారు. లీజు విషయంలో కమిటీ మరోసారి సమావేశాన్ని నిర్వహించి లీజు ధరను నిర్ణయించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి చూపుతున్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించే విషయంలో నర్సరీ అసోసియేషన్ అభ్యర్థించిన బిడ్డింగ్ సమయం దరఖాస్తుల ఆహ్వానాల కోసం తగిన సమయం ఇవ్వాలని స్పష్టం చేశారు. సాధ్యత అంశాల మేరకు పర్యాటక రంగం అభివృద్ధికి దశల వారీగా ప్రణాళికలతో కూడిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కడియపులంక ప్రాంతంలో బోటింగ్ సౌకర్యం ఒక కిలో మీటర్‌తో చేపట్టి, దశల వారీగా నిడివి పెంచుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వేమగిరి నుంచి కడియపులంక కెనాల్ వరకు 10 సీట్ల డీలక్స్ బోట్స్ ఏర్పాటు, శిల్పారామం సొసైటీని అభివృద్ధి చేసేందుకు కడియపులంకలో అనువైన భూమిని గుర్తించాలన్నారు.

హేవ్‌లాక్ వంతెన కోసం మార్పిడి ప్రక్రియను, టూరిజం బడ్జెట్ హోటల్‌ను అభివృద్ధి చేయడానికి 5 స్టార్ హోటల్ నిర్మాణానికి భూమిని గుర్తించడం, బ్రిడ్జ్ లంక ద్వీపంలో టూరిజం అడ్వెంచర్ కార్యకలాపాలను, ఫ్లోటింగ్ రెస్టారెంట్ నిర్వహణ కార్యకలాపాలు, ట్రీ హట్స్, గ్లాస్ హౌస్‌లతో కూడి పర్యటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలన్నారు. కడియం నర్సరీలకు సంబంధించిన కొత్త కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పుణ్యక్షేత్రం తదితర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి చెందిన డిపిఆర్‌లు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నగర వనం తదితర పర్యాటక ప్రదేశాల్లో అభివృద్ధి విడి , సాహస క్రీడలు ఏర్పాటు చేయాలని సూచించారు. రంపచోడవరం పరిధిలో ఇకో టూరిజం ఆధారిత ప్రాజెక్టులతో కూడిన పలు అభివృద్ధి పనులు ఈ ప్రాంతానికి అనువైన వాటిని అడాప్ట్ చేసుకోవడానికి సాధ్యాసాధ్యాలు ప్రతిపాదనలు, నగర పాలక సంస్థ కమిషనర్‌తో సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రాజెక్టు నివేదిక అందించాలని డిఎఫ్‌ఓ రవీంద్ర దామాను కోరారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి జిల్లా ఫారెస్ట్ అధికారి రవీంద్ర దామా, జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, జిల్లా పర్యటక శాఖ అధికారి పి.వెంకటాచలం, జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి ఎ.దుర్గేష్. ఇరిగేషన్ ఎస్ఇ కె.గోపీనాథ్, కడియం నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, ఆర్‌ఎంసి అదనపు కమినర్ పివి.రామలింగేశ్వర్, ఆర్‌ఎంసి ఎస్ఇ జి.పాండురంగ రావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ బి.సుజాతకుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సదరం ధ్రువీకరణ పత్రాల పరిశీలన

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వికలాంగ పింఛన్లు పొందుతున్న వారిలో అర్హులను, అనర్హులను గుర్తించేందుకు సదరమ్ ధ్రువపత్రాలను పున్ణపరిశీలన చేస్తున్నట్లు ఆర్థోపెడిక్ వైద్యులు ప్రదీప్ సుందర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ పరిశీలన కార్యక్రమం రెండో రోజు జరిగింది. మండలంలో 950 మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిలో మొదటి విడతగా ఐదు రోజులపాటు రోజుకు 40 మంది చొప్పున 200 మందిని మాత్రమే పరిశీలించినట్లు తెలిపారు. అందులో అర్హులైన వారిని గుర్తించి అనర్హులను తొలగించేందుకు సదరం ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్నామన్నారు. కాళ్లు, చేతులు, వెన్నెముక, పోలియో, పక్షవాతం తదితర శరీరంలో లోపాల శాతాన్ని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం నుంచి గోపాలపురం, వేల చింతలగూడెం, భీమోలు, వెంకటాయపాలెం గ్రామాల్లోని పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం వాటి వివరాలను సంబంధిత ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని వైద్యులు తెలిపారు.

రాఘవులును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - చాగల్లు

ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు, అసంఘటిత రంగ కార్మికులు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు(డి.వి. రాఘవులు)కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ బుధవారం చాగల్లు మండలంలో సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు మాట్లాడారు. ఉద్యోగుల, కార్మికుల ప్రయోజనాలను కాపాడడంలో 18 ఏళ్లుగా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు విశేష కృషి చేశారని ఉద్యోగుల కార్మికుల ప్రయోజనాలను కాపాడడానికి పోటీ చేస్తున్న ఉద్యమ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులును గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నరన్నారు. రెగ్యులరైజేషన్, కనీస వేతనాలు ఇవ్వకపోవడం, పిఆర్‌సి సకాలంలో అమలు చేయకపోవడం, డిఎలు ఎగ్గొట్టడం ఎన్నికల ముందు చేసిన హామీలను విస్మరించడం చేస్తున్నారన్నారు. వీటిని గుర్తించి ప్రజల పక్షాన పోరాడే పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో గారపాటి సుబ్బారావు, కంకటాల బుద్ధుడు, ఎం.మురళి, ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు

సమస్యలపై పెన్షనర్ల వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్లు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన పెన్షన్స్, జిపిఎఫ్ లోక్ అదాలత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అండ్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియకు బుధవారం వినతిపత్రం అందించారు. పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్యప్రకాశరావు, యర్రమోతు ధర్మరాజు పెన్షనర్ల సమస్యలను వివరించారు. వేతన సవరణ వివరాల స్టేట్‌మెంట్‌ను ప్రతీ విశ్రాంత ఉద్యోగికి అందించాలని, ఫ్యామిలీ పెన్షనర్ కు అదనపు క్వాంటమ్ గడువు తీరిన నాటి నుంచి బకాయిలు చెల్లించాలని, విశ్రాంత ఉద్యోగికి అండగా ఉన్న అవివాహిత, వితంతు, వికలాంగుకు పెన్షను అందించే విషయంలో జాప్యం జరగకుండా చూడాలన్నారు. ఎపిఎస్‌జిఆర్ఎ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పల్లా సత్యనారాయణమూర్తితో కలిసి వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీగా బాల

ప్రజాశక్తి - కోరుకొండ


ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జాయింట్ సెక్రెటరీగా కోరుకొండకు చెందిన ముమ్మిడివరపు బాలసుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. కాకినాడ జిల్లా అన్నవరంలో జరిగిన ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కంచర్ల బాబి సంఘ కండువాతో ఆయన్ని సత్కరించారు. జాయింట్ సెక్రటరీగా నియమితులైన బాలను పలువురు ఆర్యవైశ్యులు అభినందించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక వైస్ చైర్మన్‌గా కోరుకొండకు చెందిన ఓలేటి సూర్యనారాయణ ఎంపికయ్యారు.

భద్రతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - రాజానగరం

ప్రయాణాల్లో భద్రతా ప్రమాణాలను పాటించాలని ఎఎస్‌పి ఎన్‌బికె.మురళీకృష్ణ విద్యార్థులకు సూచించారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో రోడ్డు భద్రత, కౌమారదశలో కేన్సర్స్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. దీనికి రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, అడిషనల్ ఎస్‌పి ఎన్‌బికె.మురళీకృష్ణ, డిఎస్‌పి బి.విద్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత నన్నయ్య విగ్రహనికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ సాధారణ మరణాలు కన్నా ప్రమాదాల్లో చనిపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల్లో 2022లో 313 మంది, 2023లో 349 మంది, 2024లో 243 మంది చనిపోయారని తెలిపారు. డిఎస్‌పి బి.విద్య మాట్లాడుతూ నూతన ట్రాఫిక్ నిబంధనలు, చట్టాలను వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటిస్తూ కేన్సర్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఆంకాలజిస్ట్ డాక్టర్ విశ్వనాథ్ పట్నాల మాట్లాడుతూ దేశంలో 2022లో 14.6 లక్షల కేన్సర్ కొత్త కేసులు నిర్ధారణ జరిగితే 8.08 లక్షల మరణాలు చోటుచేసుకున్నాయన్నారు. మన దేశంలో 6.25 లక్షల మంది పిల్లలు దూమపానం చేస్తున్నారని చెప్పారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎన్.ఉదయభాస్కర్, ప్రిన్సిపల్స్ డి.జ్యోతిర్మయి, పి.విజయనిర్మల, పి.వెంకటేశ్వరరావు, లీగల్ ఆఫీసర్ ఎన్.నాగేంద్ర, సిఐ ఎస్‌పి.వీరయ్యగౌడ్, ఎస్ఐ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఆయిల్‌పామ్‌పై దృష్టి పెట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ప్రశాంతి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రగతి లక్ష్యాలపై సంబంధిత ఏజెన్సీలు, హార్టికల్చర్, మైక్రో ఇరిగేషన్ అధికారులు, హార్టికల్చర్ క్షేత్ర స్థాయి అధికారుల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్‌పామ్ తోటల ప్రగతి లక్ష్యలను నిర్దేశించుకున్న వాటిలో 63 శాతం మాత్రమే పూర్తి చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణా లోపం, ఏజెన్సీలతో సమన్వయ లోపమే దీనికి కారణమన్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్ తోటల సాగు బాగా పెరిగితే వంట నూనెల దిగుమతి వ్యయం తగ్గుతుందనే యోచనతో, కేంద్రం ఈ సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ఇంత ప్రోత్సాహమున్నా జిల్లాలో 63 శాతం మాత్రమే లక్ష్యాన్ని సాధించడం తగదన్నారు. ఆయిల్‌పాం సాగు, పామాయిల్ ఉత్పత్తిపై సరైన పరిజ్ఞానం, అవగాహన లేనివారికి పంట సాగును ప్రోత్సహించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యం మేరకు ఫలితాలు సాధించని ఏజెన్సీకు షో కాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. రుచి సోయా, సర్వసాయి, నవ భారత్, 3 ఎఫ్ కంపెనీలను మార్చి 31 లోగా లక్ష్యాలను చేరుకోవాలని, లేని పక్షంలో బ్లాక్ లిస్టుకు సిఫార్సు చేస్తామని తెలిపారు. రాబోయే ఏడాది ఆయిల్ పామ్ పంటలు లక్ష్య సాధనలో కచ్చితత్వం ఉండాలన్నారు. ఆయిల్ పామ్ సాగులో రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు.

మండలాలు వారీగా హార్టికల్చర్ ఆఫీసర్ పనితీరుపై సమీక్ష చేస్తూ 4,650 హెక్టార్లకు 3,354 హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే లక్ష్యం సాధించామన్నారు. లక్ష్య సాధనలో నిర్లిప్తత కలిగి ఉంటే ఎలా అని ప్రశ్నించారు. గ్రామ స్థాయిలో తక్కువ ప్రగతి సాధించిన గ్రామ హార్టికల్చర్ సిబ్బంది జాబితా ఇవ్వాలని, మండల హార్టికల్చర్ ఆఫీసర్ లకు షో కాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి బి.సుజాత, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఎ.దుర్గేష్, నవభారత్, 3ఎఫ్ ఆయిల్‌పామ్, సర్వ సాయి రుచి సోయా ఏజెన్సీలు, మండల హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

ధ్రువపత్రాల జారీపై అవగాహన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధ్రువపత్రాల జారీపై అవగాహనా కార్యక్రమం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో గల కోర్టు హాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌ఎస్‌ఎ కార్యదర్శి ఎస్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ సకాలంలో జనన, మరణ, పెళ్లి, ఆదాయ ధ్రువ పత్రాల జారీపై మున్సిపల్, సచివాలయ సిబ్బంది నిబద్ధత కలిగి ఉండాలని సూచించారు. వివిధ ధ్రువ పత్రాలను సకాలంలో పొందడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వాటి ఆవశ్యకత గురించి వివరించారు. సబ్ రిజిస్ట్రార్ ఆర్.రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పెళ్లి ధ్రువ పత్రం తప్పని సరిగా తీసుకోవడం అవసరమన్నారు. పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ గాయత్రిదేవి మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలాత్ సేవలను అందరూ ఉపయోగించు కోవాలన్నారు. డిఎల్‌ఎస్‌ఎ ప్యానెల్ న్యాయవాది డి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పేద ప్రజలు ఎలాంటి న్యాయ సేవలనైనా డిఎల్‌ఎస్‌ఎ ద్వారాఉచితంగా పొందొచ్చని తెలిపారు.

నేరాలు ఘోరాలు

అత్యాచారం నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిని బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచ్చినట్లు ఎస్ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు. అనాతవరం గ్రామానికి చెందిన పరమట దుర్గాప్రసాద్ (బులి చంటి) అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 15ఏళ్ల బాలికను సోమవారం కిడ్నాప్ చేసి అమలాపురం తీసుకెళ్లి అక్కడ ఒక ఇంట్లో అత్యాచారం చేశాడు. బాలిక అపహరణకు గురైన విషయం తెలుసుకున్న బాలిక తండ్రి ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసును అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ పర్యవేక్షణలో ముమ్మిడివరం సిఐ ఎం.మోహన్‌కుమార్ ఎస్ఐ డి.జ్వాలాసాగర్ దర్యాప్తు తచేవారు. బాలికను వైద్య పరీక్షలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిపై పోక్సో, అత్యాచారం కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

గొలుసు చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-కాజులూరు

ఈ నెల 8న కోలంకలో వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు అపహరించిన నిందితులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు. కోలంక శివారు హైస్కూల్ వద్ద నిందితులు కొడగాల వీరబాబు, కూనపురెడ్డి నారాయణరావులను అదుపులోకి తీసుకుని వారి నుండి రెండు కాసుల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్టు ఆయన తెలిపారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో చిక్కుకుని గాయపడిన మహిళ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని లొల్ల గ్రామానికి చెందిన చిట్టూరి లక్ష్మీకాంతం ఈనెల 14న రాత్రి 9 గంటల సమయంలో కిరాణా కొట్టులో ఉన్న పెట్రోల్ కింద పడటంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో చిక్కుకున్న ఆమెను పెద్ద కుమారుడు రక్షించే ప్రయత్నం చేశాడు. ఈ నేపథ్యంలో ఇద్దరికీ కాలిన గాయాలయ్యాయి. ఇరువురు అప్పటి నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం రాత్రి పరిస్థితి విషమించడంతో లక్ష్మీకాంతం చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్ రాము తెలిపారు.

కోడి పందేల శిబిరంపై దాడులు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామం పోలవరం కాలువ గట్టు వద్ద నిర్వహిస్తున్న కోడి పందేల శిబిరంపై గొల్లప్రోలు పోలీసులు బుధవారం మెరుపు దాడి చేశారు. ఈ దాడుల్లో నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.9,050 నగదు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

200 బస్తాల ఎరువులు సీజ్

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో విజిలెన్స్ అండ్ ఫోర్స్ వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాల్లో బుధవారం తనిఖీలు చేపట్టారు. గొల్లప్రోలు మెయిన్ రోడ్ లో గల గ్రోమోర్ ఎరువుల మందుల షాపుపై దాడి చేశారు. ఈ దాడుల్లో రూ.3.60 లక్షల విలువైన 200 బస్తాల ఎరువులను సీజ్ చేశారు. 6ఎ కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో సిఐ నాగవెంకటరాజు, ఎఒ మధుసూదన్, గొల్లప్రోలు వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ, తూనికలు కొలతలు అధికారి సరోజిని, వల్లి, లోవరాజు అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం జెడ్.రాగంపేట శివారు చక్రవర్తినగర్ ఎదురుగా జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాల మేరకు రాజమండ్రి నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న కారు బైక్‌పై ప్రయాణిస్తున్న వారిని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన చల్ల సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. నక్కిరెడ్డి దుర్గారావుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న హైవే పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు.

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

డిఆర్ఒ సీతారామమూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామమూర్తి

పదో తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి 31 లేదా ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగుతాయని, వీటిని పగడ్బంధీగా నిర్వహించాలని డిఆర్ఒ టి.సీతారామమూర్తి అన్నారు. మంగళవారం డిఆర్ఒ కార్యాలయంలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామమూర్తి మాట్లాడుతూ జిల్లాలో 50 కేంద్రాల్లో 7,306 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 21 కేంద్రాల్లో 4,802 మంది విద్యార్థులు హాజరు అవుతారన్నారు. పదో తరగతి పరీక్షలకు 29 కేంద్రాల్లో 2,504 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. మార్చి 17 నుంచి మార్చి 31 లేదా ఏప్రియల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఎం.మురళీకృష్ణ, జిల్లా పాఠశాల విద్యా అధికారి కె.వాసుదేవరావు, ఎంవిఐ జి.రామనారాయణ్, వైద్యాధికారి పి.జాన్సన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన బీజాలు బాల్యంలోనే నాటాలి

ప్రజాశక్తి-కడియం

బాల్యంలోనే జ్ఞాన బీజాలు నాటాలని సర్వశిక్ష ఎఎంఒ గౌరీశంకర్ అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులను గౌరీ శంకర్, డైట్ కాలేజ్ లెక్చరర్ డివివి.సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. కడియం మండలంలోని అన్ని గ్రామాల నుంచి 83 మంది అంగన్‌వాడీ టీచర్లు శిక్షణ పొందుతున్నారని ఎంఇఒలు మణికుమార్, నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ అధ్యక్షత జరిగిన హిందీ భాషాదినోత్సవంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ టీచర్లు వై.వీరరాఘవకుమారి, టి.సత్యకళ్యాణి, కె.భారతి, స్టాఫ్ కార్యదర్శి జి.సత్యనారాయణ, జ్ఞానజ్యోతి ఆర్‌పిలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న గౌరీ శంకర్

అరుదైన చెట్టు... రేటు అదిరేట్టు...

ప్రజాశక్తి-కడియం



విదేశాల నుంచి తీసుకొచ్చిన మొక్కలతో నర్సరీ రైతు పోలరాజు

దేశ నర్సరీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన కడియం నర్సరీ రైతులు ప్రపంచ నర్సరీ రంగంతో పోటీ పడేందుకు సిద్ధపడుతున్నారు. ఇప్పటివరకు విదేశాల్లో ఉండే ప్రత్యేకమైన మొక్కలకు సంబంధించిన గింజలు, దుంపలు లేదా అంట్లు వంటి వాటిని మాత్రమే ఇక్కడికి తీసుకొచ్చి ఇక్కడ వాతావరణానికి అనుకూలంగా పెంచి ఉత్పత్తి చేసేవారు. ఇదంతా వ్యయ ప్రయాసలతో కూడుకున్న పని. కాని ఇప్పుడు నేరుగా విదేశాల నుంచి పెద్ద పెద్ద వృక్షాలనే ప్రత్యేక కంటైనర్లు ద్వారా నర్సరీలకు తీసుకొచ్చి అమ్మకానికి పెడుతున్నారు. అలాంటి అరుదైన చెట్లు ఇప్పుడు తాజాగా కడియపులంక శ్రీ శివాంజనేయ నర్సరీలో సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సందర్భంగా నర్సరీ అధినేత మల్లు పోలరాజు మాట్లాడుతూ వారం రోజుల క్రితం ఈ చెట్లు తమ నర్సరీకి చేరాయన్నారు. విదేశాల నుంచి ప్రత్యేక కంటైనర్లో షిప్‌ల్లో చెన్నయ్‌కు వచ్చాయన్నారు. ఇవి వచ్చేందుకు 75 రోజులు పట్టిందన్నారు. చెన్నయ్ నుంచి తమ నర్సరీకి తీసుకొచ్చామన్నారు. దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయిస్తున్నారని పోలరాజు తెలిపారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుతున్నారని, వీటి వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉండొచ్చన్నారు. ఒక్కొక్క చెట్టు రూ.35 లక్షల నుంచి రూ.40 లక్షల వరకూ ఉంటుందన్నారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పూలు పూస్తాయని తెలిపారు. దీనిని 'సిల్క్ ఫ్లోస్ ట్రీ' అంటారని, దీని శాస్త్రీయ నామం చోరీసియా స్పెషఓసా అని తెలిపారు. ఈ మొక్కలు కడియం నర్సరీలతో పాటు ఇటీవల హైదరాబాదు సమీపంలో 150 ఎకరాల్లో ఏర్పాటు చేసిన పార్కులో కూడా ఉన్నాయని నర్సరీ అధినేత మల్లు పోలరాజు తెలిపారు.

అంగన్‌వాడీలకు జ్ఞానజ్యోతి శిక్షణ

చాగల్లు : అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆరు రోజులు శిక్షణలో భాగంగా బుధవారం చాగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎంఇఒ యు.గురు నాథం శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి పిల్లల అభ్యాసన నైపుణ్యాలు పెంపొందించుకోవడం కోసం ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. మొత్తం 54 మంది అంగన్ వాడీలకు శిక్షణ ఇవ్వడానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్ పద్మావతి, శిరీష, ఎడ్యుకేషన్ శాఖ నుంచి పిల్లి శ్రీనివాసమూర్తి, జె.నాగరాటాలు, విజవి.సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా దర్శకుడు విశ్వనాథ్ జయంతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ జయంతిని ర్యాలి గ్రామంలోని అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కె విశ్వనాథ్ అభిమాని మచ్చ కుమార్ రాజా సారథ్యంలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ చేతులమీదుగా కె విశ్వనాథ్ స్మారక కళా సేవా పురస్కారాలను 11 మందికి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌వివి.గురుస్వామి, ఫిజియోథెరపిస్ట్ మోహిత్ కృష్ణ, ఇంద్రజాలకుడు శ్యామ్ జాదూగర్, గుర్రాల నాగేశ్వరావు, అన్నపూర్ణ, సూర్య చంద్రావు, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** సీనియర్ పాత్రికేయుడు జగత శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు) పురస్కారం అందుకున్నారు.

వెంకన్న బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మూడవరోజు బుధవారం సాయంత్రం గజవాహనంపై లక్ష్మీశ్రీనివాసుడు దర్శన మిచ్చారు. యాత్రికులు ఊరేగింపులో పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కాకరపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ భాషా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు విద్యార్థులకు హిందీ భాష ఆవశ్యకతను వివరించారు. హిందీ భాషా ప్రవీణ్యంపై పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సుల్తానా, సంస్కృతం ఉపాధ్యాయులు రమాదేవి, పీడీ సుందర్ జేమ్స్ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - పెరవలి

రైతులకు పిఎం కిసాన్ 19వ విడత బ్యాంక్ ఖాతాల్లో రూ.2వేల నగదు కేంద్ర ప్రభుత్వం ఈ నెల 24న జమ చేస్తుందని, ఈ మేరకు ఇకెవైసి చేయించుకోవాలని మంత్రి దుర్గేష్ తెలిపారు రైతులకు ఏడాదికి రూ.6వేలను మూడు విడతలగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారన్నారు. ఈ నెల 24లోపు ఇకెవైసి చేయించుకున్నవారికి మాత్రమే పిఎం కిసాన్ డబ్బులు జమవుతాయని తెలిపారు. రైతులు సమీప రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఇకెవైసి చేయించుకోవాలని తెలిపారు.

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, పనసపాడు, అచ్చంపేట గ్రామ కాపురస్తురాలు కేశవరపు వెంకటేశ్వరరావు గారి భార్య **బండే లక్ష్మి** గారు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా,

నా భర్త గారి యొక్క ఆస్తికి సంబంధించి సామర్లకోట మండలం, పనసపాడు శివారు, అచ్చంపేట గ్రామం తాలూకు డో.నెం.1-115రు గల ఇంటికి సంబంధించిన లింకు దస్తావేజు నెం.**2424/1993** (SRO సామర్లకోట)ను జిరాక్స్ నిమిత్తం ది.**03-02-2025**వ సంగరం తేదీన నేను ప్లాస్టిక్ సంచిలో ఉంచుకొని మా ఇంటి నుండి సామర్లకోట దగ్గరలోగల జిరాక్స్ షాపు దగ్గరికి వచ్చి చూసుకొనగా సదరు దస్తావేజు కనిపించలేదు.

కావున ఎవరికైనా ఈ దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

బండే లక్ష్మి
W/o. కేశవరపు వెంకటేశ్వరరావు, డో.నెం.2-96 వాటర్ ట్యాంక్ ఎదురుగా, అచ్చంపేట, పనసపాడు గ్రామం, కాకినాడ జిల్లా, సెల్: 9676742172

118 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అంకంపాలెం గ్రామంలో బుధవారం శ్రీ పాండురంగ స్వామి ఆలయం నందు శ్రీ సత్య సాయి సేవా సమితి నేతత్వంలో వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయం ఉచిత కంటి వైద్య సేవాశిబిరం నిర్వహించారు . శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని 118 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడంతో పాటు 29 మందికి కళ్ళజోళ్లు పంపిణీ చేసి నలుగురిని శస్త్ర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి సిఫార్సు చేశారు

రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి - ఆలమూరు

మూలస్థానం, చొప్పెల్ల ఆర్అండ్‌బి రోడ్డుకు మరమ్మతులు రూ. 30 లక్షల అంచనాతో పనులు చేపట్టినట్లు ఎఇ వి.వెంకటరమణ బుధవారం తెలిపారు. ఈ రహదారి సుమారు మూడు కిలోమీటర్లు మేర విస్తరించి ఉన్నట్లు తెలిపారు. ఇందులో సుమారు ఒక కిలోమీటర్ మేర పూర్తిగా దెబ్బ తినగా ప్రస్తుతం వెట్ మిక్స్ తో భారీ గోతులను పూడ్చివేత జరుగుతున్నట్లు అనంతరం తారు రోడ్డు పనులు జరుగుతాయన్నారు. మిగిలిన రెండు కిలోమీటర్ల గోతులు పూడ్చివేత పూర్తయినట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్మాణ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట



పెన్నులు అందుకుంటున్న విద్యార్థులు

మందపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయకుడు ఆలయంలో మాఘ మాసం, ఆదివారం సంకటహర చతుర్థి రోజున శ్రీ వరసిద్ధి వినాయక స్వామి (పెన్నులు)తో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విధంగా పూజించిన పెన్నులను బుధవారం స్కూలు విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు దరణాల రామకృష్ణ , ఎంపిటిసి సభ్యులు సిద్ధంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, ఆలయ అర్చకులు, వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పడిపోయినది

డాII బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామానికి చెందిన కాప నాగేశ్వరరావు గారి కుమారుడు నాగ గంగాధర్ అను నేను ది. 09-02-2025 సంIIరంII తేదీన నా పాసుపోర్టు నెం **M 2679546** ఒరిజినల్‌ను ర్యాలి మా ఇంటి వద్ద నుండి సెంటరుకు జిరాక్సు తీయించి ఇంటికి వస్తున్న సమయంలో నా పాస్‌పోర్ట్ ఒరిజినల్ బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. నా పాస్‌పోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల కింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

కాప నాగ గంగాధర్
ర్యాలి , ఆత్రేయపురం మండలం
డాII బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 98482 83543

పాస్‌పోర్ట్ పడిపోయినది

గిడ్డి నాని బాబు, తండ్రి: నాగేశ్వరరావు, చిన గోవలంక, నియర్ మాణిక్యాంబ టెంపుల్, పిల్లంక వాసిని. ది. 17-02-2025న నేను నా **పాస్‌పోర్ట్ నెం. ఎం 3804721** గల పాస్‌పోర్ట్‌ను జిరాక్స్ నిమిత్తం పిల్లంక నుండి తాళ్ళరేవు సెంటర్‌కు మోటారు సైకిల్‌పై వచ్చి చూసుకొనగా ఒరిజినల్ పాస్‌పోర్ట్ పడిపోయినది. వెంటనే ఈ పోస్‌పోర్ట్ కోసం వేతకగా దొరకలేదు. నా పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

గిడ్డి నానిబాబు, తండ్రి: నాగేశ్వరరావు,
డోర్ నెం.1-126, చిన గోవలంక,
నియర్ మాణిక్యాంబ టెంపుల్, పిల్లంక,
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా,
సెల్ నెం.77319 06573

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT : VISAKHAPATNAM S.T.C. 607/2024

Between:
Sri K. V. Srinivasa Rao ...Complainant
And
Nanduri Murali Nagesh Babu ...Accused

NOTICE

To, **The Accused:**
Nanduri Murali Nagesh Babu,
S/o. N. Venkata Ramana,
R/at D.No.115-7-253/17,
Near Sri Ramalayam Temple,
Konthamuru, Katheri Road,
Rajamahendravaram,
East Godavari District.

Please take notice that the above named complainant filed the above petition against you and the matter stands posted to **04-03-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-03-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
JAVVADI SATYANARAYANA,
Advocate
Visakhapatnam,
Cell: 9393101578.

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT : VISAKHAPATNAM S.T.C. 613/2024

Between:
Sri K. V. Srinivasa Rao ...Complainant
And
Nanduri Murali Nagesh Babu ...Accused

NOTICE

To, **The Accused:**
Nanduri Murali Nagesh Babu,
S/o. N. Venkata Ramana,
R/at D.No.115-7-253/17,
Near Sri Ramalayam Temple,
Konthamuru, Katheri Road,
Rajamahendravaram,
East Godavari District.

Please take notice that the above named complainant filed the above petition against you and the matter stands posted to **04-03-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-03-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
JAVVADI SATYANARAYANA,
Advocate
Visakhapatnam,
Cell: 9393101578.

In the Court of the 6th Addl. Dist. Judge, Kakinada O.S. No. 68/2022

Between:
Gubbala Ramana ***...Plaintiff***
AND
Gubbala Apparao and Others ***...Defendants***

D-5: Anusuri Sathiyamma, W/o. Sathayam, age 90 yrs, House wife, Madhavapatnam, Kakinada.

D-6: Bonthu Kanakamma, W/o. Polaraju, age 50 yrs, House wife, Ramalayam Street, Tadiparthi, Chebrolu (M).

పై నెంబరు కేసులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం **ది. 13-3-2025వ తేదీన ఉదయం గంII 10.30 గంIIలకు** వాయిదా అయి వున్నది. అట్లు మీరు హాజరు కానిచో మీరు Exparty అగుదురు అని తెలియచేయడమైనది.

A.V.CH.S.S.MURTHY
KALA NAGESWARA RAO
Advocates
Suresh Nagar, Kakinada
Cell: 98483 38335

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రామచంద్రపురం I.P. No. 6/2022

Between:
Jagu Durga Prasad ***...Petitioner***
AND
Karri Subbareddy and Others ***...Respondents***

R-6: Sathi Basivireddy, S/o. Kanaka Reddy, Hindu, aged 47 years, Business, D.No. 6-676, Upstairs of Jampeta Co-operative Bank, Anaparthi, E.G.Dt., ***...6th Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 6వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 06-3-2025 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **వై.భవానిప్రసాద్**
20-2-2024 అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the 6th Addl. Dist. Judge, Kakinada A.S. No. 23/2023

Between:
Palika Sattemma and another ***...Appellants***
AND
Pamula Rajasree, W/o. Pamula Budha Prasad, aged 50 yrs, House wife, R/o. 1-510, Rayudupalem, Kakinada (Rural), Kakinada. ***...Respondent***

పై నెంబరు కేసులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం **ది. 27-2-2025వ తేదీన ఉదయం గంII 10.30 గంIIలకు** వాయిదా అయి వున్నది. అట్లు మీరు హాజరు కానిచో మీరు Exparty అగుదురు అని తెలియచేయడమైనది.

A.V.CH.S.S.MURTHY
KALA NAGESWARA RAO
Advocates
Suresh Nagar, Kakinada
Cell: 98483 38335

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం M.V.O.P. No. 211/2022

Between:
1) Yandra Asharani and Others ***...Petitioners***
AND
Rapaka Ratnakumari and Others ***...Respondents***

R-1: Rapaka Ratnakumari, W/o. late Shyambabu, 30 years, R/o. Sivakodu Lakulu, Pallipalem, Razole Mandal, E.G.Dt., (Since driver of Crime vehicle i.e., Tata Ace Van FIR Chasis No. MAT 445075KVC202622, Rapaka Syambabu died after the accident, his wife Ratnakumari is shown as 1st Respondent as proforma party for best adjudication of claim petition) ***...1st Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 04-3-2025 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **ఎన్.వెంకటరాజు**
20-2-2024 అడ్వకేట్, రాజమండ్రి

BEFORE THE A.P. STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISION AT VIJAYAWADA F.A. No. 207/2024

Between
Kaza Padma .... Appellant
AND
Ramaiah Venu & Another ... Respondents

R1: Ramaiah Venu, S/o Ramaiah, Managing Director cum Builder, (RAKI AVENUES PRIVATE LIMITED) R/o D.No. 73-22-4A, Flat No. 28, Behind GAIL Office, B.K.Nagar, A.V. AppaRao Road, Raja mahendra Varam, East Godavari -533 103.

R2 : RAKI AVENUES PRIVATE LIMITED, Rep. by its Managing Director cum Builder Ramaiah Venu S/o Ramaiah, R/o D.No. 73-22-4A, Flat No. 28, Behind GAIL Office, B.K.Nagar, A.V. AppaRao Road, Raja mahendra Varam- 533103 East Godavari District.

As per order of the Hon'ble State Commission Dated 22-1-2025 the above respondents are directed to appear before the Hon'ble State Commission on 7-3-2025 at about 10-30 A.M. either personally or through their Advocate without fail or else the Hon'ble State Commission will pass appropriate orders against you.

Place : Vijayawada
Date : 19-02-2025

Filed by :
Kusetti Siva Prasad,
Muddada Satya Narayana,
Advocates
#3-662/10, Guest House Road,
undavalli - 522 501.
Guntur District.
Ph : 98854 16001.

మహారాజశ్రీ 12వ అధనపు జిల్లా జడ్జి వారి కోర్టులో : పిఠాపురం ఎంవిఓపీ నెం. 47/2023

బిట్వీన్ :
చేదులూరి కన్నయ్య ... పిటీషనర్
మరియు
కంకిపాటి వెంకటేష్ అండ్ 2 అధర్స్ ...రెస్పాండెంట్

ఆర్1 కంకిపాటి వెంకటేష్, తండ్రి సత్యనారాయణ అనే సత్తిబాబు, వయసు 35 సం!!, డ్రైవర్, డోర్ నెంబర్ 70-2-195/ఏ, రమణయ్య పేట గ్రామం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా

పై నెంబరు దావాలో మొదటి రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్నిమార్లు సమన్లు మరియు నోటీసులు అమలు జరుపుటకు మీకు పంపినప్పటికీ మీరు ఉద్దేశపూర్వకముగా సమన్లు మరియు నోటీసులు తీసుకొనుటకు నిరాకరించుచున్నందున్న శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమన్లు, నోటీసులు అమలు జరుపుటకు ఆదేశించి వున్నారు. కాబట్టి పై నెంబరు దావాలో రెస్పాండెంట్ అయిన మీరు స్వయంగా గానీ మీ తరుపున ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టువారి యెదుట ది.24-2-2025 తేదీ ఉదయం 10.30 నిమిషాలకు హాజరై మీ తరుపున ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది. లేనిచో మీ యేడల పరోక్షమందు తీర్మానించి నిరభ్యంతరంగా భావించి శ్రీ కోర్టువారు పై పిటీషన్ (దావా)తీర్మానించెదరు

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
బంగారు రామకృష్ణ,
పిటీషనర్, వాది తరుపు న్యాయవాది,
పిఠాపురం సెల్. 95534 54911
19-02-2025 పిఠాపురం

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : పిఠాపురం ఓఎస్ నెం. 251/2021

బిట్వీన్ :
యర్రంశెట్టి శ్రీనివాసరావు ... పిటీషనర్/వాది
మరియు
కాళ్ల రఘురాం ... రెస్పాండెంట్/ ప్రతివాది

కాళ్ల రఘురాం, తండ్రి ప్రకాశరావు, డోర్ నెం. 1-69. బి కొత్తూరు గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా

పై నెంబరు దావాలో రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీరు శ్రీ కోర్టు వారు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్నిమార్లు సమన్లు మరియు నోటీసులు అమలు జరుపుటకు మీకు పంపినప్పటికీ మీరు ఉద్దేశపూర్వకముగా సమన్లు మరియు నోటీసులు తీసుకొనుటకు నిరాకరించుచున్నందున్న శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమన్లు, నోటీసులు అమలు జరుపుటకు ఆదేశించి వున్నారు. కాబట్టి పై నెంబరు దావాలో ప్రతి వాది అయిన మీరు స్వయంగా గానీ మీ తరుపున ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టువారి యెదుట 07-03-2025 తేదీ ఉదయం 10.30 నిమిషాలకు హాజరై మీ తరుపున ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది. లేనిచో మీ యేడల పరోక్షమందు తీర్మానించి నిరభ్యంతరంగా భావించి శ్రీ కోర్టువారు పై పిటీషన్ (దావా)తీర్మానించెదరు.

వాయిదా తేదీ 07-03-2025
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
బంగారు రామకృష్ణ,
పిటీషనర్, వాది తరుపు న్యాయవాది,
పిఠాపురం సెల్.9553454911
19-02-2025 పిఠాపురం

Before the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada A.A.C.F. No. 51 of 2024

Between:
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Amalapuram Branch, Represented by its Foreman / Branch Manager, Mr. Kutcharlapati Naga Rajesh Kumar, S/o. Krishnamraju ***...Disputant***
AND
I.Srinivasa Rao and Others ***...Opponents***

Opp-2: Katta Appala Suresh Babu, S/o. K.Satya Babu, aged 42 years, Director M/s. Brilliant Grammer High School, Vaddigudem, Amalapuram, Residing D.No. 2-186/3, Ganesh Nagar, Kamanagaruvu, Amalapuram.

డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 4,19,947/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్‌లో 2వ అపోనెంట్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 11-3-2025వ తేదీన ఉదయం 11.00 గంIIలకు** మీరు స్వయంగా గాని, లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

BY ORDERED OF DEPUTY REGISTRAR OF CHITS, KAKINADA

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం M.V.O.P. No. 702/2023

Between:
Chollangi Venkata Narayana @ Ramana ***...Petitioner***
AND
Penumallu Srihari Reddy and Others ***...Respondents***

R-1: Penumallu Srihari Reddy, S/o. Venkata Swamy, 62 years, R/o. D.No. 2-35/1, Ramalayam Street, Ramachandrapuram (Mandal), Dr. B.R.A.K.District (Father of the deceased driver cum owner of Bajaj Pulsar Motor Cycle B.No. AP 39 LL 0217)

R-2: Penumallu Mahalakshmi, W/o. Srihari Reddy, 55 years, R/o. D.No. 2-35/1, Ramalayam Street, Ramachandrapuram (Mandal), Dr. B.R.A.K.District (Mother of the deceased driver cum owner of Bajaj Pulsar Motor Cycle B.No. AP 39 LL 0217) ***...1, 2 Respondents***

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 10-3-2025 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **ఎన్.వెంకటరాజు**
20-2-2024 అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the VI Additional District Judge at Kakinada O.S. No. 39/2024

Between:
BMR Industries Pvt. Ltd., Company Registered under the Indian Companies Act having its Corporate office, Plot 12-13, Annasalai, Pallavakam, Chennai - 600041 and having its branch office at 16-3/509, Ramamurthy Nagar, Bypass Road, Nellore - 524003 and Factory and office at Damavaram Village, Dagadarthi Mandalam, Nellore District - 524152, rep. by its authorized signatory Mallu Ravi Kumar, S/o. Chinnapa Reddy, Hindu, aged 37 years, Employee, Nellore, Nellore JCJ. ***...Plaintiff***
AND
Bokka Venkata Krishna Rao alias Babi, who is carrying on Business under name and style of Tirumala Aqua Feeds & Needs and another ***...Defendants***

To:
1st Defendant: Bokka Venkata Krishna Rao alias Babi, S/o. Sriramachandra Murthy, R/o. House-180, Street No. 720, Dundugavari Street, 15th Ward, Venkataramana Theatre Area, Amalapuram, East Godavari District, who is carrying on Business under name and style of Tirumala Aqua Feeds & Needs , Rep. by its Proprietor at Door No. 31-3-8/1, Near Alluri Sitaramaraju Statue, Bongaralavari St., Suryanarayanapuram, Kakinada, Kakinada JCJ.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసి కూడా బుద్ధిపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవడానికి **ది. 06-3-2025 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIలకు** వాయిదా అయి వున్నది. లేనిచో పరోక్షమున తీర్మానించ బడునని తెలియపర్చుడమైనది.

//By Court Order//

B.G.K. Law Chambers
బొగ్గవరపు గోకులకృష్ణ
కాకినాడ అడ్వకేట్స్, కాకినాడ
ది.06-2-25 సెల్: 7013694211